ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

# మల్లీశ్వరి కథల్లో - జండర్, కులం

డా.లోపింటి గిరీష్ కుమార్

అధ్యాపకులు ,ఆంధ్ర విశ్వకళాపరిషత్,విశాఖపట్నం-530003

చరవాణి : 7013805310

Article Received: 11/04/2026

Article Accepted: 18/05/2026

Published Online: 20/05/2026

DOI:10.53414/Sahithyatharangini.2025.3265

**సారాంశం**

సాహిత్యం సమాజానికి అద్దంలాంటిదని చెప్పవచ్చు. సమాజంలో జరుగుతున్న సంఘటనలు, వివక్షలు, సంఘర్షణలు సాహిత్యంలో ప్రతిబింబించినప్పుడే అది సమకాలీనతను సంతరించుకుంటుంది. ఈ నేపథ్యంలో రచయిత్రి పి. మల్లీశ్వరి తన పెత్తనం కథల సంపుటి ద్వారా సమాజంలో కొనసాగుతున్న కుల మరియు లింగ వివక్షలను సున్నితంగా, ధైర్యంగా ఆవిష్కరించారు. ఈ పరిశోధనలో ప్రధానంగా "పెత్తనం" మరియు "రెండంచుల కత్తి" కథలను విశ్లేషిస్తూ, కులం మరియు జెండర్ అనే రెండు అణచివేతల కలయిక వల్ల ఏర్పడే మానసిక సంఘర్షణలను పరిశీలించబడింది.

"పెత్తనం" కథలో సత్యరాజు పాత్ర ద్వారా కులవివక్ష అనుభవించిన వ్యక్తి అధికారం చేతికొచ్చిన తర్వాత ప్రతీకార భావనతో ఎలా మారుతాడో చూపించబడింది. అదే సమయంలో సరోజ పాత్ర ద్వారా స్త్రీలపై జరిగే లింగ వివక్ష, కుటుంబ సంబంధాల్లో స్త్రీ ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, సమాజపు ద్వంద్వ వైఖరి స్పష్టమవుతుంది. హేమలత పాత్ర ద్వారా కులపరమైన ఆధిపత్య భావాలు మరియు ఉద్యోగ రంగంలో స్త్రీలపై జరిగే వేధింపులు వెలుగులోకి వస్తాయి.

"రెండంచుల కత్తి" కథలో మహిత అనే యువతి ద్వారా ఆధునిక విద్యావ్యవస్థలో ఇంకా కొనసాగుతున్న కుల మరియు లింగ వివక్షను రచయిత్రి ప్రతిబింబించారు. స్వీయగౌరవం, ఆత్మవిశ్వాసం కలిగిన యువత కూడా సమాజపు కులవివక్షా వ్యాఖ్యల వలన మానసికంగా ఎంతగా దెబ్బతింటారో కథ తెలియజేస్తుంది. "రెండంచుల కత్తి" అనే ప్రతీక ద్వారా కులం మరియు జెండర్ అనే రెండు ఒత్తిడులు వ్యక్తి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో రచయిత్రి సమర్థవంతంగా వివరించారు.

ఈ కథల ద్వారా రచయిత్రి సమానత్వం సాధనకు మానవీయ దృక్పథం, ఆత్మపరిశీలన మరియు సామాజిక చైతన్యం అవసరమని సూచించారు. కుల, మత, లింగ వివక్షలపై విమర్శాత్మక దృష్టిని పెంపొందిస్తూ సమాజంలో మార్పు తీసుకురావడంలో ఈ కథలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి.

**కీలక పదాలు:**కులవివక్ష ,లింగ వివక్ష ,సమానత్వం ,స్త్రీవాదం ,సామాజిక చైతన్యం

సాహిత్యం సమాజం రెండు కూడ ఒక దానికి ఒకటి బింబ ప్రతిబింబాలు అని చెప్పవచ్చును. సమాజంలో ఏదైతే జరుగుతుందో అప్పటి సాహిత్యం, రచనలు దానిని ప్రతిబింబించి వచ్చినప్పుడు మాత్రమే ఆ కాలానికి ఆ సాహిత్యం చేరువ కాగలుగుతుంది. అయితే సమకాలీన సమాజంలో ప్రస్తుతం ఉన్న సమాజంలోని సమస్యలను గూర్చి తన కథలు ద్వార పదునుగ బయట పెట్టగల రచయిత్రులలో పి. మల్లీశ్వరి తనదైన ముద్ర వేశారు. సునితమైన విషయాలను కూడ ధైర్యంగా ఉన్న సమస్యను, సమస్యగా తన రచనలలో రాయగలిగే నేర్పరితనం ఈవిడ సొంతం. ఆదిమకాలం నుండి మానవుడి నేటి వరకు కూడ ఎంత అధునాతన టెక్నాలజిలో ముందుకు పోతున్నప్పటికి ఇంకా వెంటాడే నీడలా ఉన్న అనాగరికమైన అంశాలలో ప్రస్తుతం చర్చించదగ్గది జండర్, కులం.

కులం గురించి, స్త్రీలపై వివక్షతను గురించి ఇంగ్లీష్‌లో ఎన్నో పుస్తకాలు వచ్చాయి. జండర్ గురించిన ఆలోచనలు పుస్తక రూపం దాల్చడం తక్కువ. జండర్ కులం ఈ రెండు వివక్షలు, అణచివేతలు కలిస్తే వచ్చే సంక్లిష్ట సందర్భాలను గురించి రచయిత్రి పెత్తనం అనే కథల సంపుటిలో 'పెత్తనం, రెండంచుల కత్తి" అనే కథల ద్వార సమాజంలో ఈ వివక్ష ఏవిధంగా ఉంది. దాని ప్రభావం పడిన సగటు మనుషుల యొక్క మానసిక క్షోభ, వారు అలాంటి పరిస్థితులను ఎదుర్కొడానికి ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారు. ఆ నిర్ణయాల యొక్క ప్రతిఫలం సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది అనే విషయాలు తెలుసుకోవాలి.

"అతనెంతో గొప్ప సాహసి
ఈ వివక్షాపూరిత సమాజానికి ఎదురొడ్డి నిలిచిన వీరుడూ!!

అనే వాఖ్యాలతో ప్రారంభమవుతుంది పెత్తనం కథ. దీనిలో సత్యరాజు ఒక నిమ్న కులానికి చెందినవాడు. ఎన్నో కష్టాలను, గాయాలను మ్రింగుకుంటూ తన కంటూ ఒక పేరు సంపాదించుకొని జిల్లా

ఉన్నతాధికారి స్థాయి వెళ్తాడు. వివక్షాపూరిత సమాజం వలన ఒక సారి తనకి తెలియకుండా జరిగిన ఒక చిన్న పనికి అగ్రకులస్థులు ఆయన్ని వెంబడించి కొట్టడం, గాయాలు పాలవడం జరుగుతుంది. ఆ క్షణాన అతడు అనుకొని ఉండచ్చు. తనకి జరిగిన ఈ అవమానంను సత్యరాజు జీర్ణించుకోలేక పోయాడు. ఒంటి నిండా, మనసు నిండా ఆ గాయాలను మోస్తూ వచ్చాడు. అవి గుర్తొచ్చిన ప్రతీసారి కూడ రగిలిపోయాడు. వాటిని ఎదిరించాలి అంటే ఆయనకి పెత్తనం కావాలి. దాని కోసం మాత్రమే ఆలోచించాడు. తనకి అధికారం తనకి అలా జరిగిన దానిపై ప్రతికారం. ఇలా సాగుతున్న తరుణంలో వివక్ష గూర్చిన సత్యరాజుతో పాటు అతని భార్య సరోజ చిన్నపుడు ఉదయం నుండి సాయంత్రం వరకు పురుషులతో సమానంగ పనిచేసిన సమాన కూలి కాకుండా వేర్వేరు కూలిలు ఇవ్వడం చూసి అప్పటిలోనే జండర్ వివక్షను గూర్చి ఆలోచించే సామర్ధ్యం గలది. సత్యరాజు దగ్గరికి చదువుకోవడానికి వెళ్ళేది. అలా వెళ్ళడం చూసిన గూడెం రంకు కట్టడం లాంటివి చూసి సమాజాన్ని వేరే కోణంలో కాంక్షించిన మనస్తత్వం కలదు. భర్త తన కింద పని చేసే ప్రభుత్వాధికారి అయిన హేమలతతో అనుచితంగా ప్రవర్తించాడన్న వార్త పేపర్లో, టి.వి.లలో చూసి, నిజానికి, అబద్ధానికి తేడా తెలియని అయోమయంలో ఉంది. పెళ్ళయి 2 సం॥లు అయింది అప్ప్పుడే సంసారంలో ఒక పెను సమస్య. దానినెలా ఎదురించడం వంటి విషయాలతో తల్లడిల్లే స్వభావం కలది. భర్త సతమవుతూ ఉన్న సమస్యలో తన లోపం ఏమయిన ఉందా. తను భర్తను సంతోషపెట్టలేకపోయాన అని బాదపడుతుండేది. నువ్వు యిందులో తల దూర్చకు నీకు ఇది అనవసరం అంటే. నా వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేసేది నాకు అనవసరం ఏంటి అని ధీటుగా జవాబిచ్చేది.

సరోజ భర్త అనుచితంగ ప్రవర్తించి వేధింపులకు గురి చేశారు అన్న మహిళ హేమలత. అవసరం ఉన్న లేకపోయిన పదే పదే తనని ఆఫీసుకి రమ్మని ఇబ్బంది పెట్టడం చేతనే ఇలా చేయాల్సి వచ్చిందని హేమలత మాటలు విని నిశ్రేష్టురాలయింది. సరోజ, సత్యరాజు ఒకప్ప్పుడు హేమలత ఇంట్లో పనివాళ్ళే. పెత్తనం కోసం సత్యరాజు రగిలిపోవడానికి అతడు గాయాలను, బాధలను మోయడానికి చిన్నతనంలో పొరపాటున బస్‌లో అతడి చేయి హేమలతకి తగలడమే అనేది కొసమెరుపు.

జండర్ వివక్ష గురించి సరోజ ఆవేదన నింద మోపబడిన భర్తకి ఇక్కడ వేధింపులకు గురయ్యింది స్త్రీనే. అక్కడ స్త్రీనే ఎవరు కోపాలు తెచ్చుకొన్న ఎవరు కోపాలు తీర్చుకున్న అందుకు సమిధులయ్యేది స్త్రీనే తను హేమలత, యింకొకరు, యింకొకరు అనే భావాలు సరోజాలో స్త్రీవాదానికి ప్రతీకలు.

ఈ కథలో స్త్రీ వివక్షతను గూర్చి ఆలోచించే సరోజ పీడితులుగా జీవించి పెత్తనం చేతికొచ్చేసరికి తన పగలు ప్రతీకారాలు వాచించే సత్యరాజు. తన కింద పనిచేసిన వారు తన కంటే ఉన్నతోద్యోగి అయిన

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

తనకు ఎటువంటి అవసరం లేకపోయిన పదే పదే రమ్మనడం వంటివి చేయబడటం చేత రకరకాలు కథలు ప్రచారమవ్వడం వలన ఎదిరిస్తే, మెమో ఇస్తానని బెదిరించడం చేత ఇలా చేయాల్సి వచ్చింది అనే హేమలత మాటల్లో ఔదార్యం కనిపించినా "ఎక్కడ ఉంచాల్సిన వాళ్ళని అక్కడ ఉంచకపోవడం మూలంగా యిదంతా అని" అనడం చేత హేమలత పాత్రలో కులవివక్షత ప్రస్ఫుటమవుతుంది. సత్యరాజు చేసిన తప్పును సరోజ స్పష్టం చేయడం సత్యరాజు దానికి అంగీకరించడం. తను మారడంతో కథ పూర్తవుతుంది.

పెత్తనంలో పెత్తనం అనే భావన నుండి బైటపడినప్పుడు సమానత సాధ్యమవుతుంది అని చెబుతుంది. ఎన్నో వందలు సం॥ పెత్తనానికి గురైన దళితులు తమ చేతికి పెత్తనం వస్తే ఎలా ప్రవర్తించాలి? ప్రతీకారంలోనా? మానవీయంగానా? పగ ప్రతీకారాల చట్రంలోనే ఈ సమాజం తిరుగుతుంది. పగకు సమాధానం మరింత ప్రతీకారం. పెత్తనం అధికారాలు నడిపించే ఈ సమాజాన్ని వాటి ద్వారానే మార్చాలి అనుకొంటే అది సాధ్యపడదు. మానవీయంగ ప్రవర్తించడం వలనే అది సాధ్యపడుతుంది.

మధ్యతరగతి కుటుంబానికి చెందిన తండ్రి తన కూతురు ఎటువంటి వివక్షకు గురికాకూడదని ఆమెలో ధైర్యాన్ని ఆత్మస్థైర్యాన్ని నింపి సమాజంలోకి పంపినప్పటికి దేనికి అయితే అతడు భయపడ్డాడో ఆ సమస్యలే కూతురికి ఎదురవ్వడమే "రెండంచుల కత్తి" కథ. మహిత ముక్కుసూటి తనం గలది. అనుక్షణం తల్లి దండ్రుల గౌరవాలను గూర్చి ఆలోచించేది. ధైర్యం కలది ఆ ధైర్యంతోనే తనకి నచ్చిన కాలేజిలో చేరతాను అంటే తండ్రి అడ్డు చెప్పలేదు. సున్నిత మనస్కురాలు ఏ చిన్న విషయాన్ని తట్టుకోలేనిది. తన క్లాస్‌లో కార్తిక్ అనే అబ్బాయి చనువుగా పక్కన కూర్చుని "ఏంటే ఎప్పుడు బుక్ వార్మ్‌లా ఉంటావు అనగానే "అది, ఇది, ఏంటే, ఒసేయ్" అనే పదాలు నాకు నచ్చవు నువ్వెవరు నన్నలా పిలవడానికి అని కార్తిక్‌ని మందలించింది. అంటే స్నేహితులు అంటే రాసుకొని, పూసుకొని తిరగనవసరం లేదు. మాములుగా కూడా ఉండవచ్చనని తన అభిప్రాయం. ఒక సారి కాలేజ్‌లో అటెండర్ వచ్చి ఎస్.సి., ఎస్.టి. ఎంత మంది ఉన్నారు అనగానే మహితా మాత్రమే ముందు చెయ్యి ఎత్తి నిలబడింది. తర్వాత కాసేపటికి ముక్కుతూ మూలుగుతూ ముగ్గురబ్బాయిలు. ఇద్దరు అమ్మాయిలు నిల్చోవడం చూసింది.

సమాజంలో ఇంకా కులవివక్ష ఉంది అనడానికి నిదర్శనంగా మాస్టారు ముందు వరుసలో అమ్మాయిని నువ్వేంటి అని ఏదో పైశాచికత్వంగా అడగడం ఎస్.సి.లో ఏంటి అని అడగకూడదని తెలిసినా ఆ సన్నివేశం చూసిన మహిత నివ్వెరపోయింది. మాష్టారు అడిగినందుకు కాదు, ఆ అమ్మాయి చెప్పలేక పోయినందుకు. అంత ఆత్మనూన్యత ఎందుకుందో తెలియనందులకు తన ఎస్‌సి. అయినప్పటి తన తండ్రి ప్రభుత్వోద్యోగి కాబట్టి తనకి అవసరం లేదని నిక్కచ్చిగా చెప్పగలిగింది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

ఇంకా రచయిత్రి వర్తమాన సమాజంలో సంఘటనలకు సమానంగా కొన్ని ఈ కథలో కనిపిస్తూనే ఉంటాయి. మహితను డాన్స్ చేయమంటే తను చేయననడం మీ కేస్ట్‌లో కూడా రూల్స్ రిస్ట్రిక్షన్స్ లాంటివి ఉంటాయా అని భరత్ అనే అబ్బాయి హేళన చేయడం మహిత మనస్సు నొచ్చుకోవడం దానికి ప్రిన్సిపాల్ వంత పాట పాడటం వంటివి అన్ని కూడా మనం ఈ రోజుల్లో చూస్తున్న సాధారణ విషయాలు అయిపోయాయి. తనకి ఇది వ్యక్తిగతమైన విషయం కాదని తనలాంటి అమ్మాయిలందరిది, అలాగే ఎస్.సి. వాళ్ళకి విలువలు లేవనడం రెండవ తప్పు అని రచయిత్రి మహిత ద్వారా తెలియజేసింది. ఈ జరిగినదంతా తండ్రికి చెప్పడం. "నాన్న నేను పుట్టడమే మెడ మీద కత్తితో పుట్టాను. ఇంతకాలం దాన్నుంచి ఎలా కాపాడుకోవాలో బాగానే చెప్పావు కాని ఇది రెండంచుల కత్తి నాన్న. నేను ఎదుర్కొన లేకపోతున్నాను అనడంతో కులం, జండర్ వంటి ఒత్తిడిలు ఏ స్థాయి తీవ్రంగా ఉన్నయో అర్థమవుతుంది.

కులాలు, మతాలు మానవుల చేతుల్లో విసయాలు కాదని, మానవ సంబంధాన్ని మెరుగుపరుచుకోవడానికి, వున్నతంగా ఎదగడానికి ఇవి ఏమాత్రం ఉపయోగపడదని, కింది స్థాయిలో ఉన్నవాళ్ళు అభివృద్ధి ప్రభుత్వం వాళ్ళ కోసం. అక్కడ కుల వర్గీకరణ ద్వారా ఆర్థిక సమానత్వం కోసం ప్రయత్నాలు జరగవచ్చు. ఈ క్రమంలో మనకో కులం ఉంది. దాని విలువ అంతవరకే మంచో, చెడో మనమెందుకు సిగ్గుపడాలి? మనమెందుకు వివక్షకి గురి కావాలి. ఈ వివక్షని వ్యతిరేకించాలి. ప్రపంచంలో లింగవివక్ష, కుల, వర్ణ, వివక్ష కొనసాగుతున్నప్పుడు వీటన్నింటికి అతీతంగా ఉండటం అసహజం. జీవితంలో ఎక్కడెక్కడ వివక్ష ఎదురవుతుందో అక్కడక్కడ సంఘర్షించాల్సిందీ అని కూతురిలో ఆత్మవిశ్వాసం నింపడంతో కథ పూర్తవుతుంది.

రచయిత్రి ఈ కథలు ద్వార సమానత్వం అనే భావన కుల, మత, లింగ, జాతుల సంక్లిష్ట బంధాల అల్లికలో చిక్కుముడులు పడి ఉంది. దానిని సున్నితంగా విడిపించాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలను చైతన్య వంతులను చేయగలగాలి. ఒకరి వలన వచ్చిన మార్పు కొంతవరకే కాని ప్రతి మనిషి స్వతహాగ పరిపక్వతతో ఆలోచించి ఇలాంటి విషయాలను దూరంగా ఉంచే ప్రయత్నం చేయడంలో సఫలీకృతం కావాలి. ఈ కథలు ప్రస్తుతం అవసరమైనవి, ఆలోచింపచేసేవి, మార్పును తీసుకువచ్చేవి.

ఆధారగ్రంథాలు:

1. పెత్తనం కథల సంపుటి పి. మల్లీశ్వరి
2. కథాశిల్పం – వల్లంపాటి వెంకట సుబ్బయ్య

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026